ప్రజా విశ్వంభర

# రోడ్డు భద్రత, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలి

## అడిషనల్ కమిషనర్ సి. రమేష్



**విశ్వంభర, హైదరాబాద్:** ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఐదు నెలలపాటు శిక్షణ పొందిన 15 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం అకాడమీ సెమినార్ హాల్‌లో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రవాణా శాఖ అడిషనల్ కమిషనర్ సి. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసిన అధికారులకు అభినందనలు తెలియజేస్తూ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలోనే అత్యుత్తమ పోలీస్ శిక్షణా సంస్థగా గుర్తింపు పొందిన ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందడం ప్రతి ఎంవిఐకి ఒక గొప్ప అవకాశం అని అన్నారు. రోడ్డు భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రతి రవాణా శాఖ అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అధికారులు తమ ఉద్యోగ జీవితంలో విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రతిష్ఠను కాపాడుకోవాలని సూచించారు. కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ తమ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని, ప్రజలకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఉద్యోగ జీవితంలో సీనియర్ అధికారుల మార్గదర్శకత్వం, అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఐఎఎస్ అందించిన సహకారం ప్రశంసనీయమని అడిషనల్ కమిషనర్ సి. రమేష్ పేర్కొన్నారు.ఐదు నెలల శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శిక్షణార్థులకు ట్రోఫీలు అందజేశారు. లిఆల్‌రౌండర్ మరియు ఇండోర్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జానకిరాం కు, ఔట్‌డోర్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్రవంతికు అడిషనల్ కమిషనర్ సి. రమేష్ ట్రోఫీలు ప్రదానం చేసి అభినం దించారు.కార్యక్రమం ప్రారంభంలో కోర్స్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ, శిక్షణార్థులు ఐదు నెలలపాటు అత్యంత క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ సి. రమేష్, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో అడిషనల్ కమిషనర్ సి రమేష్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే డీటీవో రవీంద్ర కుమార్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి, ఆర్టీవో రఘునందన్ గౌడ్ అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు అకాడమీ జ్ఞాపికలతో సత్కరించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు ముఖ్య అతిథికి స్వాగతం పలకగా, రఘునందన్ గౌడ్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సి. రమేష్, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు పి ఎస్ ఆర్ మూర్తి, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, ఆర్టీవో రఘునందన్ గౌడ్, డీటీవో రవీంద్ర కుమార్, ఎంవిఐ శీతల్, డీఎస్పీ రామారావు, ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, తిరుపతి, జగదీశ్వర్, రవాణా శాఖ అధికారులు, తెలంగాణ పోలీస్ అకాడమీ ఇండోర్, ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, శిక్షణార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఆర్ఐ ప్రక్రియను పర్యవేక్షించిన రాగిడి లక్ష్మారెడ్డి

## -ఎస్ఐఆర్ పై ప్రజలకు ప్రత్యేక అవగాహన
## -పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు




**విశ్వంభర/బోడుప్పల్ సర్కిల్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోడుప్పల్, పీర్జాదిగూడ డివిజన్లలో ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి క్షేత్రస్థాయిలో అధికారులతో పాటు బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. బీఎల్వోలు, బీఎల్ఏలతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్, చెంగిచెర్ల, పిర్జాదిగూడ, మేడిపల్లి,డివిజన్లోని పలు పోలింగ్ బూత్లను సందర్శించి ప్రతి బూత్ లో ఫారాల పంపిణీ దరఖాస్తుల స్వీకరణ, ఓటర్లకు అందుతున్న సహాయం, బిఎల్ఏ ల పనితీరు,ప్రజల స్పందన వంటి అంశాలను పరిశీలించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసు కున్నారు. ఓటర్లు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించగా వాటిని వెంటనే బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటరు వేర్వే రు బూతులలో నమోదయి ఉండటం, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ లింక్ కాకపోవడం, నిరక్షరాస్యులు, వృద్ధులు మరియు మహిళలు ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. హెల్ప్ లైన్ అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు.ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఎలాంటి లోపాలకు తావులేకుండా, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కార్యకర్తలకు, బూత్ స్థాయి సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం ఓటర్లకు ఎస్ఐఆర్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ వీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, ఫిర్జాదిగూడ జనరల్ సెక్రటరీ ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతరి హరిశంకర్ రెడ్డి, కొలతూరు మహేష్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కాటపల్లి రామచంద్రారెడ్డి, విశ్వనాథ్, చత్రపతి గౌడ్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ప్రభు, యూత్ నాయ కులు శ్రీధర్ గౌడ్, కీర్తన్ రెడ్డి, మైసగల శ్రీకాంత్, చిన్నిగళ్ళ వినయ్, శ్రీకాంత్ బొల్లం శశి,వీరమళ్ళ జగన్నాధం, నర్సిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శంకర్ గౌడ్, చిందం రమేష్, శ్యామల రమేష తో పాటు బీఎల్వోలు, బీఎల్ఏలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేసు నమోదై రోజులు గడుస్తున్నా నిందితుల జాడలేదు

## రాజకీయ అండతో స్వేచ్ఛగా విహరిస్తున్న దుండగులు

**విశ్వంభర/ బోడుప్పల్:** బోడుప్పల్ దేవేందర్ నగర్‌లో వారం రోజుల క్రితం ఇళ్లను, వాహనాలను ధ్వంసం చేసిన నిందితులు నేటి వరకు పరారీలో ఉండటం గమనార్హం. దాడి ఘటనకు సంబంధించి కేసు నమోదై రోజులు గడుస్తున్నప్పటికీ, పోలీసులు దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ప్రధాన నిందితులు ఇంకా పోలీసుల అదుపులోకి రాకపోవడంపై బాధిత కుటుంబంతో పాటు స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన సూత్రధారులు స్వేచ్ఛగా తిరుగుతున్నారనే ప్రచారం జరుగుతోంది.స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ ఘటనకు ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఎలాంటి భయం లేకుండా ఇతర ప్రాంతాల్లో తిరుగుతూ, టూర్లు ఎంజాయ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు నిజంగా వారిని వెతుకుతున్నారా? లేక కేవలం దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. సీడీఆర్ తీస్తే ఆచూకీ దొరుకుతుందనే అభిప్రాయం ఉన్నప్పటికీ చర్యలు శూన్యం.దర్యాప్తులో భాగంగా చట్టబద్ధమైన విధానంలో మొబైల్ కాల్ డీటెయిల్ రికార్డులు , లొకేషన్ విశ్లేషణ వంటి సాంకేతిక ఆధారాలను వినియోగిస్తే పరారీలో ఉన్న నిందితుల ఆచూకీ సులభంగా లభించే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే పోలీసులు ఆ దిశగా తగిన చొరవ చూపడం లేదనీ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాంకేతిక యుగంలోనూ నిందితులు దొరకకపోవడం ఆశ్చర్య కరంగా అనిపిస్తుంది.సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్లు, డిజిటల్ ఆధారాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లోనూ నిందితులను గుర్తించలేకపోవడం సహజమేనా అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. సాంకేతికంగా బలమైన దర్యా ప్తు జరిగితే నిజాలు త్వరగా బయటపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ అండ దండలతోనే నింది తులు స్వేచ్ఛగా విహరిస్తున్నారని ఆరోపణలు.ఈ కేసులో కొందరు రాజకీయ నాయకులు నిందితులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అదే కారణంగా దర్యాప్తు వేగం తగ్గిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.బాధిత కుటుంబంలో భయాందోళనలుప్రధాన




నిందితులు ఇంకా అరెస్టు కాకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉందని సమాచారం. నిందితులు బయట తిరుగుతున్నారనే ప్రచారం కారణంగా మళ్లీ ఎలాంటి ఘటన జరుగుతుందోననే భయం వారిని వెంటాడుతోందని స్థానికులు చెబుతున్నారు.నిందితులు అందుబాటులో ఉన్నప్పటికీ అరెస్టులు జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ కేసులో ఉన్నత పోలీసు అధికారులు స్వయంగా జోక్యం చేసుకుని దర్యాప్తు పురోగతిని సమీక్షించాలని, పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టాలని స్థానికులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## నమ్మకంతో చేర్పించారు..వమ్ము చేయం..



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు 2026-27 విద్యా సంవత్సరంలో 60వ అడ్మిషన్ వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కోటగిరి శేఖర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థికి వారి తల్లిదండ్రులకి స్వాగతం పలికి తమ పాఠశాలపై నమ్మకంతో చేర్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయమని విద్యార్థులను చదువుతో పాటు క్రమశిక్షణలో మంచిగా తీర్చి దిద్దుతామని వారికి హామీ ఇచ్చారు. 2024-2025 విద్యా సంవత్సరంలో మొత్తం పాఠశాల విద్యార్థుల సంఖ్య 111 ఉండగా, 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 124 విద్యార్థులు ఉండగా, ఈ విద్యా సంవత్సరం 2026-2027లో 162 మంది విద్యార్థులతో మండలంలో మంచి ఎన్రోల్మెంట్ తో నడుస్తున్న ఏకైక పాఠశాల తమదే అని చెప్పారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**విశ్వంభర,మహబూబాబాద్:** శనివారం మహబూబాబాద్ పట్టణం లోని స్థానిక శాసనసభ్యుల క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన నియోజక వర్గ పరిధిలోగల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గల వైద్యాధికారులకు, వైద్య సిబ్బందితో వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు కుట్టకుండా పుట్టకుండా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలపై ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, నమోదు కాగానే ఐరన్ ఫోలిక్ మాత్రలతో పాటు వ్యాక్సినేషన్ ఇవ్వాలని, గర్భిణీ స్త్రీల చెకప్ లతోపాటు, రక్తహీనత గల ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి రికార్డు చేసుకొని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించాలని మరియు ఎక్స్పెక్టెడ్ డెలివరీ డేట్ నమోదు చేసుకొని, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో గవర్నమెంట్ హాస్పిటల్ ప్రోత్సహించాలని మరియు అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిం దిగా నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర వైద్యాధికారులకు, ఏఎన్ఎంలకు, సూపర్వైజ ర్లకు సూచన సలహాలు అందించి నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెడికల్ అడ్వైజరీ బోర్డు మెంబర్స్ భీమవరం ప్రకాష్ రెడ్డి, మధుర బోయిన యాకయ్య, ఉమా పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ ఐటిఓ లో స్టేట్ టాపర్ గా టిఎన్ జోయన్నా



**విశ్వంభర, నల్గొండ :** చెర్లపల్లిలోని ఓక్‌ట్రీ స్కూల్ టిఎన్ జోయన్నా 5వ తరగతి విద్యార్థిని ఇంటర్నేషనల్ టాలెంట్ ఒలింపియాడ్ ఐటిఓ లో స్టేట్ టాపర్ గా నిలిచి స్కాలర్‌షిప్ సాధిం చడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ విజయం విద్యార్థిని కృషి, ఉపాధ్యాయుల సమర్థ శిక్షణ, తల్లిదండ్రుల సహకారం మరియు పాఠశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన విద్యా విధానానికి నిదర్శనమని యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి మార్గదర్శకత్వాన్ని యాజమాన్యం అభినందించింది. అలాగే డైరెక్టర్లు మంగా రెడ్డి , సునీల్ రెడ్డి విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం




**విశ్వంభర,సూర్యాపేట:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్య సాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్ ఉప్పల రమేష్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి, కంచకట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి, మన్యం యాదగిరి, దున్న శ్యామ్, జిల్లా కార్యదర్శి టీఎన్జీవోస్ యూనియన్,స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పైన మానుకోట డిప్యూటీతహసిల్దారు నాగ రాజుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగామానుకోటమండలఅధ్యక్షులు గుడిబోయిన మాధవ రావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలైన పి ఆర్ సి మరియు పెండింగ్ డీ.ఎ.లను వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు 190 జీ.వో ద్వారా వారి సొంత జిల్లాలకు వెళ్లే విధంగా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు,గుడిబోయిన గోపికృష్ణ,కురవి మండల ప్రధాన కార్యదర్శి బానావత్ సాంబశివ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్మెట్స్ పంపిణీ




**విశ్వంభర, ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది యువతకు ఉచిత హెల్మె ట్స్ పంపిణీ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫ్యూచర్‌సిటీ ట్రాఫిక్ విభాగం డీసీపీ శివం ఉపాధ్యాయ విచ్చేసారు, ఈ సందర్భంగా బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో యువత ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఒక్క హెల్మెట్ ఎన్నో కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడుతుంది. అందుకే మా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నాణ్యమైన హెల్మెట్లు పంపిణీ చేస్తున్నాం. ఇది సేవ కాదు, మా సామాజిక బాధ్యత అని, అలాగే మద్యం, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు కూడా దూరంగా ఉండాలని ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పనిచేయాలని సూచించారు, డీసీపీ శివం మాట్లాడుతూ బిఆర్ఆర్ ఫౌండేషన్ లాంటి సంస్థలు పోలీస్ శాఖకు చేదోడుగా నిలవడం అభినందనీయం అని, ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ పెట్టుకోవడం చట్టం కోసం కాదు మీ ప్రాణాల కోసం అని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, నీ పైన మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సీఐ మద్ది మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి,ఎస్ఐ రామకృష్ణ , బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఇబ్రహీంపట్నం,మంచాల ,యాచారం మండలాల ప్రజలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**విశ్వంభర, హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, దివంగత కొణిజేటి రోశయ్య 93వ జయంతి వేడుకలు టిజిఎస్ఆర్‌టిసి బస్ భవన్‌లో శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా టిజిఎస్ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రాజశేఖర్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి గా, గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని శ్లాఘించారు. "రోశయ్య అత్యంత సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, ఎన్నో బడ్జెట్‌లను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారని, ఆయన ఆర్థిక క్రమశిక్షణ, పరిపాలనా దక్షత నేటి తరానికి ఆదర్శ మని కీర్తించారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయన తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్టీసీ ఎఫ్ఏ, సీఏవో విజయ పుష్ప , సీఎమ్ఈ జానీ రెడ్డి, సీసీఈ కవిత, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని రోశయ్యసేవలను స్మరించుకుంటూ అంజలి ఘటించారు.

## అన్యాయాన్ని ప్రశ్నించడమే అల్లూరి సీతారామరాజుకి మనం ఇచ్చే నిజమైన నివాళి



**విశ్వంభర, హైదరాబాద్:** సమాజంలో అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించడం, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడమే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం అల్లూరి సీత ారామరాజు 129వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కేవలం 27 ఏళ్ల ప్రాయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం, గిరిజనుల హక్కుల కోసం అల్లూరి చేసిన త్యాగం అనిర్వచనీయమని కొనియాడారు.ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల కోసమే" సాగిన ఆయన విప్లవ పోరాటం నేటి తరానికి నిరంతర స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అల్లూరి కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, స్వేచ్ఛాకాంక్ష గల ప్రతి భారతీయుడి గుండెల్లో కొలువై ఉన్న ఒక గొప్ప శక్తి అని ఆయన అభివర్ణించారు.జయంతి వేడుకల్లో భాగంగా, క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో సమకూర్చిన అంబులెన్స్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ అధికారులకు అందజేశారు. పోలీసుల విధి నిర్వహణలో, ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ఈ అంబులెన్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నందమూరి నగర్ గ్రీన్ ల్యాండ్ అభివృద్ధికి చర్యలు

**విశ్వంభర, మహబూబాబాద్** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు లో నందమూరి నగర్ లో గల గ్రీన్లాండ్ అభివృద్ధికి కృషి చేస్తామని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్య శ్రావణ్ లు తెలిపారు నేడు 25 వార్డులో గల నందమూరి నగర్ గ్రీన్ ల్యాండ్ మరియు ధర్మన్న కాలనీలోని సీసీ రోడ్ సీసీ డ్రైనేజ్ లకు మున్సిపాలిటీ వర్క్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఎస్టిమేషన్ వేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా అజయ్ సారధి రెడ్డి నర్రా సంధ్యా శ్రావణ్ లు మాట్లాడుతూ 25వ వార్డు అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామని తెలిపారు వార్డులో సీసీ రోడ్లు సిసి డ్రైనేజీలు గ్రీన్ ల్యాండ్ అభివృద్ధి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రజలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటామని 25 వ ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు పోతామని వారు తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉంటూ వర్షాకాల నేపథ్యంలో పారిశుధ్య పనులు చేపిస్తూ 25 వ వార్డు ప్రజలను అనారోగ్యం బారిన పడకుండా చూస్తామని వార్డు నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ మంద శంకర్, తండా శ్రీనాథ్ ,రాజు, పద్మ చారి ,వెంకన్న ,పిండి పద్మ ,నీలం వెంకటేశ్వర్లు, పుల్లఖండం రమేష్ వార్డు ప్రజలుపాల్గొన్నారు.

## 16 విశ్వవిద్యాలయాల్లో ఈ-స్పోర్ట్స్‌కు కొత్త ఊపు.

**విశ్వంభర, హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కళాశాలల ఈ-స్పోర్ట్స్ టోర్నమెంట్ 'వన్‌ప్లస్ క్యాంపస్ డామినేట్' మూడో ఎడిషన్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుందని పేర్కొంది. ఇందులో వివిధ క్యాంపస్‌ల ఛాంపియన్ జట్లు బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా పోటీలో విజేతగా నిలిచేందుకు తలపడనున్నాయనీ వెల్లడించింది.ఎనిమిది నగరాల్లోని 16 విశ్వవిద్యాలయాలకు విస్తరించిన వన్‌ప్లస్ క్యాంపస్ డామినేట్ 2026 టోర్నమెంట్ ఇప్పుడు హైదరాబాద్‌కు చేరుకుంది. గ్రాండ్ ల్యాన్ ఫైనల్ పోటీలు ప్రత్యేకంగా వన్‌ప్లస్ నార్డ్ 6 స్మార్ట్‌ఫోన్‌లపై నిర్వహించబడనున్నాయని పేర్కొంది. ప్రపంచ ప్రముఖ సాంకేతిక బ్రాండ్ వన్‌ప్లస్ తన దేశవ్యాప్త కళాశాలల ఈ-స్పోర్ట్స్ కార్యక్రమమైన వన్‌ప్లస్ క్యాంపస్ డామినేట్ 2026 మూడో ఎడిషన్‌లో భాగంగా హైదరాబాద్ ఎడిషన్‌ను ప్రకటించింది. భారతదేశంలోని విశ్వవిద్యాలయ క్యాంపస్‌లకు నేరుగా పోటీ స్థాయి గేమింగ్‌ను తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ ఏడాది టోర్నమెంట్‌ను ఎనిమిది నగరాల్లోని 16 విశ్వవిద్యాలయాలకు విస్తరించగా, జూలై 6న హైదరాబాద్‌లో ప్రారంభమైన అనంతరం వచ్చే రెండు నెలల్లో బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్, చండీగఢ్, న్యూఢిల్లీ, నోయిడా నగరాల్లో నిర్వహించనున్నారు.గత వారం పుణెలోని జీ హెచ్ రైసోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్లో విజయవంతంగా ముగిసిన తొలి దశలో, 893 మంది క్యాంపస్ ప్రో ప్లేయర్లతో సహా 3,500 మందికి పైగా విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.